ప్రశ్న: హిందూత్వములో సృష్టియొక్క భావన ఏమిటి?

జవాబు: హిందూ శాస్త్రములో సృష్టిని సూచించునటువంటి వివరణలు అనేకములు కలవు.

1) రిగ్ వేద విచ్ఛిన్నముచేయబడిన అమర్త్యుడైన పురుషను సూచిస్తుంది. విచ్ఛిన్నముచేయబడిన పురుష భాగములు భౌతిక విశ్వముగా, సృష్టిలోని జీవము కల్గినవిగాను, నిర్జీవ వస్తువులుగాను, మానవుడు మరియు సాంఘిక క్రమము మొదలైనవిగా ఏర్పడినవి.

2) విశ్వ కన్యతో పురుషుడు ఐక్యము చెందగా వచ్చిన బీజ ఫలితముగా ఈ భూమిమీద అన్నియును జన్మించినవి. ఉపనిషత్తులలో మరియు బ్రహ్మణలలో అనేక ఉదాహరణలు కలవు.
(i) ప్రజాపతి అతని కుమార్తెను సమీపించెను; కొందరు ఆకాశమందురు, కొందరు ఉషఃకాలసమయమందురు. ఆమె ఒక లేడి ఆకారమును మరియు ఆయన ఒక దుప్పి ఆకారమును ధరించును. ఆయన బీజ విస్తరణయే వివిధ జీవాకారములలోనికి మారును.
(ii) ప్రజాపతి అగ్నికి, గాలికి, సూర్యునికి మరియు చంద్రునికి జన్మనిచ్చును. ఐదవది (స్త్రీ) ఉషఃకాలము. అతని బీజమునుండి సర్వజగత్తును జన్మించును.

(3) బద్రాన్యక ఉపనిషత్‌నుండి: అతి ప్రాచీనమైన ఆత్మ (ఆత్మన్) తన్నుతాను(పత్) స్త్రీగాను, పురుషునిగాను (పతి మరియు పత్ని) విభాగించుకొనెను. ఈ పురుషుడు స్త్రీతో ఐక్యముచెందుట ద్వారా సమస్త మానవ జాతి జన్మించెను. ఆ స్త్రీ ఈ విధంగా వ్యక్తపరచింది, "అతనినుండి నేను వచ్చుటకు కారణమైనవాడు నాతో ఏ విధంగా ఏకము కాగలడు? అవమానకరము! నన్నునేను దాచుకొందును (రహస్యముగా నుందును)." ఆమె ఆవుగా మారినది మరియు అతడు ఎద్దువలె మారి ఆమెతో ఐక్యము చెందెను. ఫలితముగా పశువులన్నియు జన్మించెను. ఆమె గొఱ్ఱెగా మారినది; అతడు గొఱ్ఱెపోతుగా మారి ఆమెతో ఐక్యము చెందెను. దీనినుండి మేకలు మరియు

గొఱ్ఱెలు జన్మించెను. ఈ విధంగా అతడు చీమలవరకు అన్ని జతలను సృష్టించెను. విశాల పరిధిలో ఈ సృష్టి ఆత్మ యైన బ్రహ్మలోని భాగము. ఈ విశ్వము ఒక "బయలు పరచబడని విధానము". ఈ సృష్టి, క్రమములోనుండి పూర్తి అస్తవ్యస్త పరిస్థితిని తీసికొనివచ్చినట్లు కనిపిస్తుంది. ఇది బ్రహ్మయొక్క శక్తికి సంబంధించిన విభిన్న అమరిక. సృష్టి, బ్రహ్మలోని భాగము మరియు భౌతిక విశ్వముయొక్క ఉనికి. జీవముయొక్క అన్ని రూపాలు వాస్తవమైనవి కాదు. అవి మాయ మాత్రమే.

ఈ జగత్తు ఉత్పత్తి మరియు మానవ సృష్టికి సంబంధించిన క్రైస్తవ నమ్మకము బైబిలులోని ఆదికాండము అని పిలువబడే మొదటి పుస్తకములో వివరించ బడినది. దేవుడు సృష్టికర్త అనే జ్ఞానము, మానవునితో దేవునికిగల సంబంధము అనే అతి ముఖ్యమైన అంశమునుండి ఉద్భవించును. ఈ జగత్తు ఉత్పత్తి మరియు తనను గురించి తెలిసికొనవలెననే మానవ అన్వేషణ ఇక్కడ ధ్యానించబడలేదు. సృష్టికర్తయైన దేవుడే మానవునితో తన సంబంధాన్ని పునఃస్థాపించుకొనుటకు చూచుచున్నాడు. ఆయన మోషేకు మండుచున్న పొదలో దర్శనమిచ్చి, "నేను" అని, నిత్యుడు మరియు వ్యక్తిగత ఉనికిగల వాడుగాను చెప్పుకొనియున్నాడు. తదుపరి, దేవుడు విశ్వమును మరియు దానిలోనున్న ప్రతిదానిని సృష్టించిన వాడుగా తన్నుతాను బయలుపరచుకొనెను. ఆయన భూమియు మరియు నక్షత్రములన్నిటిమీద సర్వాధికారిగా తన్నుతాను బయలుపరచుకొనెను. దేవుడు ఆయన సృష్టములైన దూతలుగా పిలువబడే పరలోక జీవులతో అనంతకాలము జీవించెను. ఆయన అప్పుడు ఈ భౌతిక ప్రపంచమును మరియు దానిలోను ప్రతిదానిని సృష్టించెను. ఆదియందు దేవునికి వెలుపల ఏమియును లేదు - అంటే "శూన్యము, నిరాకారము మరియు అంధకారము." దీనిలోనికి దేవుడు వెలుగును, ఆకాశమును, సముద్రము మరియు ఆరిన భూమిని (ఈ క్రమములో) తదుపరి భూమిపైన అన్ని సృష్టములను సృష్టించెను. దేవుడు ఆయన చిత్తానుసారముగా కావాలని పూర్తి అస్తవ్యస్త స్థితినుండి లేక ప్రత్యేకమైన లక్ష్యం లేని స్థితినుండి క్రమమును సృష్టించెను. ఆయన శూన్యములోనుండి పదార్థమును మరియు శూన్యములో నుండి జీవమును ఉనికిలోనికి తెచ్చెను. ఆయన సమస్త జీవమునకు మూలమును

జీవనాధారమునై(పోషకుడు)యున్నాడు. చివరిగా దేవుడు ఆయన ముఖ్యమైన స్వభావము అనగా ఆయన వ్యక్తిత్వమును పోలియుండుటకు మానవుని సృష్టించెను. ఆయన మానవునికి మిగిలిన జీవరాశులలో లేని దేవుని స్వంత స్వరూపముగా చెప్పబడిన (ఆదికాండము 1వ అధ్యాయము 27వ వచనము) ఆత్మను అనుగ్రహించెను. మిగతా సృష్టియంతయూ ఒక విధంగా దైవ స్వభావమునుండి వేరు చేయబడినది, కాని మానవుడు దేవుని స్వభావమునకు చాల దగ్గరి సంబంధమును కల్గియున్నాడు. దేవుడు మానవుని తన స్వంత స్వరూపములో చేసియున్నాడు, దేవుని కోరికలను ప్రేమించుటకు లేక తిరస్కరించుటకు అనుమతించే విధంగా అతనికి స్వేచ్ఛ ఉండెను.

మనము ఇప్పుడు చూచుచున్న లోకము దేవుడు ఆదియందు సృష్టించిన లోకముకంటె చాల భిన్నముగానున్నది, దేవుడు ఈ జగత్తును సృష్టించినపుడు అది క్రమముతో నిండినదై శాంతికి మరియు ఆనందమునకు పరిపూర్ణ నిలయమైయుండెను. సృష్టియతయు మానవునికొరకై సృష్టించబడెను. మానవుడు దేవునితో మరియు మిగతా సృష్టియంతటితో సఖ్యతతో జీవించెను. కొంతకాలమైన తర్వాత, మానవుడు దేవునినుండి దూరముగా వెళ్ళిపోవుటకు ఎన్నుకొని దేవునితోగల ఆ మంచి సంబంధమును పోగొట్టుకొనెను. సమస్త జీవమునకు మరియు ఆనందమునకు మూలాధారమైన దేవుని తిర్కరించిన ఫలితంగా మానవునికి దుఃఖము, బాధ మరియు మరణము సంప్రాప్తించెను. ఇది మానవుని మాత్రమే కాదుగాని సమస్త సృష్టినంతయు ప్రభావితముచేసెను. మానవుడు, అతనికంటె ముందుగా ఇదే దారిని ఎన్నుకొనిన పరలోక జీవులు - లూసిఫర్ మరియు అతని అనుచరులతో కలిసెను. మానవుడు పరిమితమైవాడు మరియు పోల్చిచూచినట్లైన శక్తిహీనుడు కావున లూసిఫర్‌గా పిలువబడిన సైతాను మరియు అతని దుష్ట శక్తులకు లోబడిపోయెను. ఇది కూడా మానవుని ప్రేమించుటనుండి దేవుని ఆపలేకపోయినది ఎందుకనగా సృష్టికర్తయొక్క స్వరూపమును కల్గిన సృష్టము ఒక్క మానవుడే.

నేను హిందూత్వములోని మరియు క్రైస్తవ్యములోని జగత్తు ఉత్పత్తిని మరియు దానిలో వసియించే మానవుని సృష్టి వివరణయొక్క ప్రధానాంశములను

పేర్కొంటిని. మానవుని భవిష్యత్తుకు లేక గమ్యానికి సంబంధించినంతవరకు విభిన్న బోధల ప్రకారము లక్ష్యములు ఈ క్రింద ఇవ్వబడినవి. హిందూత్వము ప్రకారము నిర్వాణ " మంటను ఊదివేయుట ద్వారా " ఈ అస్తవ్యస్త స్థితిని తీసివేయుటయే ఈ లక్ష్యము. జ్ఞానేంద్రియములలో ఉన్న భ్రమయైన బ్రహ్మలోని ఒక భాగమైన ఉనికినుండి ఒక వ్యక్తి తప్పించుకొని భావాతీత బ్రహ్మతో ఐక్యము చెందాలి. ఇక్కడ వ్యక్తిగత ఉనికి వ్యత్యాసములులేని దేవుడుగానున్న బ్రహ్మలో లీనమైపోతుంది.

క్రైస్తవ వివరణలో సృష్టి ఆరంభములో మానవునికి దేవునితో ఉండిన ఆ మొదటి సంబంధమును పునఃస్థాపించుకొనుట మరియు దేవునిని ఎరుగుటయే మానవునియొక్క ముఖ్య ఉద్దేశమైయున్నది. చెప్పబడిన రీతిగా, మానవుడు పాపి (దేవుని తిరస్కరించెను). అయినప్పటికిని దేవుడు అతని ప్రేమించెను. మానవునికి దేవునియెడల ఆశ ఉన్నది కాని అతని స్వంత శక్తి లేక జ్ఞానము వలన దేవుని తెలిసికొనలేకపోవుచున్నాడు. దేవుడు, ఆయనే దేవునికి మానవునికి మధ్యగల సంబంధమును పునఃస్థాపించుటకు మానవునిగా అవతరించే గొప్ప కార్యమును చేపట్టెను. ఈ జగత్తును సృష్టించినవాడు, మానవునికి దేవునితో(ఆయనతో) తిరిగి సరియైన సంబంధమును ఏర్పరచుటకు మానవుని ప్రేమించవలెనని కోరుచున్నాడు. నిత్యాత్మ అయియున్నవాడు మానవునిగా మారి దేవుని స్వభావమును మరియు మానవునిపట్ల ఆయనకున్న ప్రేమను బయలుపరచడానికి ఈ భౌతిక ప్రపంచములోనికి ప్రవేశించెను. ఈ మానవుడు యేసు. యేసు ద్వారా, మానవుడు తన స్వేచ్ఛ సంకల్పము (ఇష్టానుసారము) ద్వారా దేవునితో సంబంధములోనికి వచ్చి ఆ తరువాత దేవునితో నిత్య బంధములోనికి వచ్చును. ఈ నూతనపరచబడిన స్వభావము నూతనపరచబడిన మానవుడు బైబిలు చెప్పే విధంగా " క్రొత్త సృష్టి "కి దారితీస్తుంది.

దయాళ్ వి.